క్లుప్తంగా

జాగృతి బలోపేతానికి కృషి చేయాలి

మహబూబాబాద్: కల్వకుంట్ల కవిత నాయకత్వంలో తెలంగాణ జాగృతి సంస్థ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కె.శివారెడ్డి పిలుపుపిచ్చారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు జితేందర్, రవి, శ్యామ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీరింగ్ అధికారి పెరుమాల్లపల్లి విజయ్ కుమార్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిలోని అనంతారం ఐదో వార్డులో సోమవారం విద్యుత్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



నర్సింహులపేట/దంతాలపల్లి: మండల కేంద్రంలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో సోమవారం 105మంది విద్యార్థులకు మండల వైద్యాధికారి కవిత వైద్యపరీక్షలు చేశారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్స్ మంగమ్మ, సుజాత, సిబ్బంది అన్వేష్, ప్రసన్నకుమారి, సునీత పాల్గొన్నారు.

బీసీల రిజర్వేషన్ పితామహుడు మండల్

మహబూబాబాద్ రూరల్: బీసీల రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ జయంతిని పురస్కరించుకుని ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు సోమవారం పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింగ్రాల రాందాసు, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు మంజుల రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు దుర్గేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో బీపీ మండల్ జయంతిని పురస్కరించుకొని నలంద విద్యా సంస్థల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ హాజరై బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఏఈఓకు వినతి

బయ్యారం: రైతులకు సరిపడా యూరియాను అందించాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం వ్యవసాయశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం ఏఈఓకు వినతిపత్రంను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్, సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

చిన్నగూడూరు: అనారోగ్యంతో అకాల మరణం పొందిన మిత్రుడి తండ్రి షేక్ ఖాజా కుటుంబానికి మేమున్నామంటూ చిన్ననాటి మిత్రులు ఆర్థికసాయం అందించారు. సోమవారం మిత్రుడు షేక్ యాకుబ్‌పాషాను కలిసి రూ.9వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మిత్రులు విజయ్, సురేష్, రావుల నరేష్, గాడిపెల్లి సతీష్ పాల్గొన్నారు.

పూడిన తూములు.. పారని నీళ్లు

కురవి: మండల కేంద్రంలోని పెద్ద చెరువుకు ఉన్న రెండు తూములు పూడిపోవడంతో రైతులు సాగు చేస్తున్న వరిపంట సాగుకు నీళ్లు పారడంలేదు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కురవి పెద్ద చెరువుకు ఒంపు తూము, మిట్ట తూములు రెండున్నాయి. రెండు తూములు మట్టి, రాళ్లతో నిండిపోయి పూడింది. తూములను బాగు చేయడం వీలుకావడంలేదు. తూములను సరిచేద్దామని రైతులు తూముల వద్దకు వెళ్తే తూముకు ఉన్న ఇనుప రాడ్‌లు తిరగడంలేదు. తూము లోపలికి దిగుదామని ప్రయత్నించిన రైతులు అందులోకి దిగే అవకాశం లేకుండాపోయింది. ఇటీవల కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కురవి చెరువు నిండి అలుగు దగ్గరకు వరదనీరు వచ్చి చేరింది. దీంతో చెరువు కింద రైతులు తమ వరి పొలాలను దున్నడం ప్రారంభించగా కొందరు రైతులు వరినాట్లు సైతం వేశారు. వరి పంటకు నీళ్లు పారిద్దామని రైతులు తూముల వద్దకు వెళ్తే అందులో నుంచి చుక్క నీరు బయటకు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు. ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూములను రిపేరు చేయించి రైతులు పండిస్తున్న వరిపంటకు నీళ్లు పారేలా చర్యలు తీసుకుంటేనే రైతులు బాగుపడే అవకాశం ఉంది. లేదంటే వరినాట్లు వేయలేని దుస్థితి నెలకొంది. అధికారులు స్పందించి పెద్ద చెరువును పరిశీలించి శాశ్వత పరిష్కారం చేయాల్సిన అవసరం ఉంది.



తిప్పలేకుండా ఉన్న చెరువు తూము రాడ్లు



కాలువలోకి పారని నీళ్లు

> **మరమ్మతులు చేయించాలి**
>
> కురవి పెద్ద చెరువు తూములను రిపేరు చేయించి రైతులు సాగు చేస్తున్న వరిపంటలను కాపాడాలి. నాట్లు వేసిన రైతుల వరిపంటకు సాగు నీరు అందించాలి. అధికారులు చొరవ తీసుకోవాలి. లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారు.
>
> - బాదె నాగయ్య, రైతు కురవి



శిథిలమైన తూములో పడిపోయిన రాళ్లు

ప్రజాసమస్యలపై బీజేపీ పోరాటం

గూడూరు: స్థానిక సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పాలకులు విఫలమయ్యారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు ఆరోపించారు. మండల కేంద్రంలో సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు స్థానిక సంస్థల సమస్యల పరిష్కారం కోరుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ నాగ భవానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చెల్పూరు వెంకన్న, మేరెడ్డి సురేందర్, అశోక్, రాంబాబు పాల్గొన్నారు.

కురవి: స్థానిక సమస్యలు పరిష్కరించాలని బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పల్లె సందీప్‌గౌడ్, పెంటయ్య, శంకర్‌రావు, నాగేశ్వర్‌రావు, కృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: రాష్ట్రంలో ప్రజాసమస్యలపై బీజేపీ అలుపెరగని పోరాటం చేస్తుందని బీజేపీ జిల్లా కార్యదర్శి దార ఇందుభారతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఘణగాని వేణు, నామరాజు, కృష్ణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



చిన్నగూడూరు: వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మరిపెడ రూరల్: గ్రామాల్లో కనీస మౌళిక వసతులు కల్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కృష్ణవేణికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ గుగులోతు దేవిక, కార్యదర్శి పాల్వాయి మమత, మండల అధ్యక్షుడు కట్టోజు గంగాధర్, టౌన్ అధ్యక్షురాలు భూక్య మంగమ్మ, పాల్వాయి భాస్కర్, భూక్య సుధాకర్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యంతో వెల్లివిరిసిన ఆనందం

● ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెద్దవంగర: గ్రామ ప్రజలకు ఎంతో కాలంగా బస్సు సౌకర్యం లేక పోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గ్రామాల నుంచి పట్టణాలకు రాకపోకలు కల్పించడంతో ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి సోమవారం తొర్రూరు నుంచి ఉప్పరగూడెం-పెద్దవంగర మీదుగా హైదరాబాద్ జగద్గిరిగుట్ట వరకు నూతన బస్సు సౌకర్యంను ఎమ్మెల్యే ప్రాంభించారు. అనంతరం అదే బస్సులో కొత్తదూరం ప్రయాణికులతో కలసి కొంత దూరం ప్రయాణించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్, ఏఓ స్వామి నాయక్, మండల అధ్యక్షుడు సురేష్, గోపాల్ నాయక్, రాజు, శ్రీను, కుమారస్వామి, వెంకన్న పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

సంక్షేమ పథకాల అమలులో విఫలం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ రూరల్: సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని లక్ష్మాతండా గ్రామంలో ఉపసర్పంచ్ తోపాటుగా వివిధ పార్టీల నుంచి ప్రజలు సోమవారం బీజేపీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ప్రజలు బీజేపీని ఆదరించాలని, తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావటం ఖాయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు క్యాచువల్ శ్యాంసుందర్ శర్మ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్, రూరల్ మండల ప్రభారి ఇన్‌చార్జ్ చెల్పూరి వెంకన్న, రూరల్ మండల అధ్యక్షుడు బానోత్ జహిందర్, మండల ఉపాధ్యక్షుడు వీరన్న, బాలునాయక్, ప్రేమ్‌రాయుడు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

పాఠాలు సులభతరంగా బోధించాలి



తొర్రూరు: టీఎల్‌ఎం మేళాలో ఎగ్జిబిట్లు ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు



గూడూరు: పోటీలను పరిశీలిస్తున్న ఎంఈఓ రవికుమార్



గార్ల: మేళాను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లో టీఎల్‌ఎం మేళా

తొర్రూరు: ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు పాఠాలు సులభతరంగా బోధించాలని ఎంఈఓ ఎం.బుచ్చయ్య తెలిపారు. డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్‌లో సోమవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో టీఎల్‌ఎం(టీచింగ్ లర్నింగ్ మెటీరియల్స్) మేళా నిర్వహించారు. 103 ఎగ్జిబిట్లు ప్రదర్శించగా దానిలో 10 ఎగ్జిబిట్లు జిల్లా స్థాయి మేళాకు ఎంపికయ్యాయి. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం జిల్లా లక్ష్మీనారాయణ, హెచ్‌ఎంలు తుమ్మ వెంకటేశ్వర్లు, తండా ప్రభాకర్, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

పెద్దవంగర: తరగతి గదిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేపట్టాలని ఎంపీడీఓ వేణుమాధవ్, ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని విద్యవనరుల కార్యాలయంలో మండల స్థాయి మేళా నిర్వహించారు.

గార్ల: విద్యకు ఉపయోగపడే వస్తువులను తయారు చేసి ప్రదర్శించడమే టీఎల్‌ఎం మేళా ఉద్దేశ్యమని ఎంఈఓ ఎం వీరభద్రం అన్నారు. గార్లలోని బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి టీఎల్‌ఎం మేళా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. మేళాలో హెచ్‌ఎంలు సత్యనారాయణ, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రామచంద్రు, శివనాయక్, సురేందర్‌రెడ్డి, సీహెచ్ రమేష్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

గూడూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో సోమవారం మండలస్థాయి టీఎల్‌ఎం బోధన అభ్యసన సామగ్రి ప్రదర్శన నిర్వహించారు. ఇందులో తెలుగు, ఇంగ్లిషు, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులకు సంబంధించిన సామగ్రిని ప్రదర్శించారు. అందులో మండలంలోని 10పాఠశాలలు మంగళవారం జిల్లాస్థాయిలో నిర్వహించే టీఎల్‌ఎం పోటీలకు ఎంపిక అయినట్లు ఎంఈఓ రవికుమార్ ప్రకటించారు.

మరిపెడ రూరల్: మరిపెడ మండల ప్రాథమిక పాఠశాలలో మండలస్థాయి టీఎంఎల్ మేళాను సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ అనితాదేవి ఉపాధ్యాయులు చేసిన టీఎల్‌ఎంలను తిలకించి వారిని అభినందించారు. ప్రతిభ కనబర్చిన 10 టీఎల్‌ఎం ప్రదర్శనుల ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం అనంతరాములు, సీఆర్‌పీలు రమేష్, జానకీరాములు, బంగారి పాల్గొన్నారు.

సీఎం మాట నిలుపుకోవాలి

గూడూరు: ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకుడు పాశం సాంబయ్య, వీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి అన్నారు. మండలంలోని గోవిందాపురంలో సోమవారం గుర్రం ప్రభాకర్ అధ్యక్షతన వీహెచ్‌పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం వీహెచ్‌పీఎస్ సెప్టెంబర్ 9న చలో వీహెచ్‌పీఎస్ మహా గర్జనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీరాములు, కళావతి, పద్మ, లింగమ్మ, సాయిలు, లక్ష్మి, అన సూర్య, వెంకటయ్య, శ్రీను పాల్గొన్నారు.

సురక్షిత జీవన విధానాలతో హెచ్ఐవీ నిర్మూలన

నెహ్రూసెంటర్/మహబూబాబాద్ అర్బన్: ఆరోగ్యకరమైన ఆలోచనలు, సురక్షితమైన జీవన విధానాల వల్ల హెచ్ఐవీ, ఎయిడ్స్‌ను సమూలంగా నివారించవచ్చని ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్‌కుయమార్ అన్నారు. తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులచే 5కే రెడ్ రన్ సోమవారం ఎన్‌టీఆర్ స్టేడియంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు శ్రవణ్‌కుమార్, ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, సీఎస్‌ఓ సారయ్య, ఐసీటీసీ కౌన్సిలర్ రమేష్ పాల్గొన్నారు.

ఒక్క బస్తా యూరియాతో సాగు ఎలా?



కురవి: ధర్నాలో పాల్గొని మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



మహబూబాబాద్ రూరల్: ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

● బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

కురవి: ఒక్క బస్తా యూరియాతో రైతులు పంటలు ఎలా సాగు చేయాలని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ ఎదుట రహదారిపై యూరియా ఇప్పించాలని డిమాండ్ చేస్తు రైతులు చేపట్టిన ధర్నాలో రెడ్యానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ వస్తే యూరియా, కరెంటు ఉండదని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని, ఆయన చెప్పిందే నిజమైందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య, నాయకులు పిచ్చిరెడ్డి, రవినాయక్, గోవర్ధన్‌రెడ్డి, నూతక్కి నర్సింహరావు, బోడ శ్రీను పాల్గొన్నారు.

రైతులకు సరిపడా యురియా అందించాలి

మహబూబాబాద్ రూరల్: రైతులకు సరిపడా యురియా అందించాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. యూరియా రైతులకు మద్దతుగా మహబూబాబాద్ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితమైన వాగ్దానాలతో అధికారం చేపట్టిందన్నారు. ఈ ధర్నాలో మహ్మద్ ఫరీద్, లూనావత్ అశోక్, పరిపాటి వెంకటరెడ్డి, తప్పెట్ల వెంకన్న, దుండి శ్రీను పాల్గొన్నారు.



గార్ల: ఏఓకు వినతిపత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

గార్ల: పంటలు సాగు చేసుకుంటున్న రైతులందరికీ యూరియా బస్తాలు సరిపడా ఇవ్వాలని కోరుతూ సోమవారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావుకు అందజేశారు. ధర్నాలో నాయకులు శీలంశెట్టి రమేష్, రాధాకృష్ణ, శ్రీనివాస్, వీరారెడ్డి, శ్రీనివాస్, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



తొర్రూరు: మాట్లాడుతున్న డీఎస్పీ కృష్ణకిశోర్

తొర్రూరు/బయ్యారం/గూడూరు: వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ తెలిపారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. సీఐ గణేష్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లుతో కలిసి డీఎస్పీ మాట్లాడారు. మండపాల నిర్వాహకులు విద్యుత్, పోలీస్ శాఖల అనుమతి పొంది వారు సూచించిన నిబంధనలు పాటించాలన్నారు. మండపం వద్ద వలంటీర్లను నియమించుకోవాలన్నారు. విగ్రహాల ఊరేగింపు జరిగే ప్రాంతాల్లో విద్యుత్ తీగలకు తగలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక నిమజ్జనం వరకు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్, విద్యుత్ శాఖ డీఈ రవి, ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి, డీటీ నర్సయ్య, మున్సిపల్ మేనేజర్ కట్టా స్వామి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో సోమవారం సంఘం మండల శాఖ కమిటీని ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడు ఆర్.వెంకట్‌రెడ్డి, కార్యదర్శిగా కె.మహేందర్, కోశాధికారిగా బి.రఘుపతి సహ అధ్యక్షుడిగా బి.వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా మల్లారెడ్డి, భద్రిబాయి, సంయుక్త కార్యదర్శిగా కె.ప్రవీణ్‌కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జనార్దన్, పబ్లిసిటీ కార్యదర్శిగా జమాల్‌ఖాన్‌ను ఎన్నుకున్నారు.

సంక్షిప్త సమాచారం

అభివృద్ధి పథకాలపై ప్రచారం

డోర్నకల్: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఇందిరమ్మ పల్లెప్రగతి యాత్రలో భాగంగా సోమవారం మల్లాయికుంటతండా, రావిగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు డీఎస్ జగదీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసం శేఖర్, నాయకులు లాలూనాయక్, ఆంగోత్ వెంకన్న, రాజునాయక్ పాల్గొన్నారు.

రైతుల భూములను కాపాడాలి

దంతాలపల్లి: భూములను కాపాడాలని గ్రామ రైతులు ఎస్సారెస్పీ అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని వేములపల్లి గ్రామంలో పాలేరు వాగుపై తెగిపోయిన చెక్‌డ్యాంను సోమవారం ఎస్సారెస్పీ డీఈ వినమ్‌కుమార్, ఏఈలు శ్యామ్‌ప్రసాద్, భరత్‌కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా రైతులు తమ గోడును అధికారులకు విన్నవించుకున్నారు. డీఈ వినయ్‌కుమార్ రైతులతో మాట్లాడుతూ.. ప్రభుత్వానికి నివేదికను పంపించామని, అది పరిశీలనలో ఉందన్నారు. పాలేరు వాగులో వరద ఉధృతి తగ్గిపోయాక పనులు ప్రారంభిస్తామన్నారు.

కమ్యూనిటీ భవన ఆక్రమణపై ఫిర్యాదు

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారం గ్రామంలో ముదిరాజ్ కమ్యూనిటీ భవనం ఆక్రమణకు గురైందని ముదిరాజ్ సంఘం సభ్యులు మండల కేంద్రంలోని ఎంపీడీఓకు సోమవారం వినతిపత్రం అందజేశారు. కొంత కాలంగా అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ కమ్యూనిటీ భవనాన్ని ఆక్రమించుకుని కుటుంబ సభ్యులతో నివాసముంటున్నాడని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకుని భవనం నుంచి ఖాళీ చేయించాలని తెలిపారు.

మాజీ సర్పంచ్ మృతి

గంగారం: గంగారం మాజీ సర్పంచ్ చింత బక్కయ్య సోమవారం మృతిచెందాడు. ఆయన మృతదేహంపై మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, మాజీ జెడ్పీటీసీ ఈసం రమ సురేష్, మాజీ ఎంపీటీసీ సారక్క, మేర్గు శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు.

పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

కేసముద్రం: పారిశుద్ధ్యంపై మున్సిపల్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలంటూ సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ మాట్లాడుతూ.. పరిసరాలను, డ్రైయినేజీలను, వాటర్ టాంక్‌లను శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మంద భాస్కర్, సాయిచరణ్, ఇమామ్, లక్ష్మీనర్సయ్య, భుక్య శ్రీను, యాకయ్య పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

మహబూబాబాద్: సీపీఎస్‌ను రద్దు చేయాలని వచ్చే నెల 1న నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజీఈ జాక్ చైర్మన్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓఎస్ భవనంలో సోమవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు రఫీ, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, యాకుబ్, ప్రసాద్ పాల్గొన్నారు.

రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలి

మహబూబాబాద్: రైతాంగానికి సరిపడా యూరియా ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు.

ఎన్‌హెచ్ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారు?

గూడూరు: బొద్దుగొండ వద్ద నిలిచిన జాతీయ రహదారి పనులను ఇంకెప్పుడు పూర్తి చేస్తారని సీపీఐ మండల కన్వీనర్ మాలోతు రవీందర్ అధికారులను ప్రశ్నించారు. మండలంలోని బొద్దుగొండ వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన హైపవర్ విద్యుత్ లైన్ కింద నిలిచిన పనుల వద్ద సోమవారం ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులు పట్టించుకొని పనులు పూర్తయ్యేలా చూడాలని, లేనిచో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

కురవి: సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్ అన్నారు. సోమవారం నల్లెల్ల గ్రామంలో లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

గంజాయి పట్టివేత

మరిపెడ రూరల్: యువకుల మధ్య 500గ్రాముల గంజాయి విక్రయాలు జరుగుతున్న క్రమంలో వారిని పట్టుకుని పలువురిపై కేసు నమోదు చేసినట్లు సెకండ్ ఎస్సై కోటేశ్వర్‌రావు సోమవారం తెలిపారు. మండలంలోని జమ్మికుంటతండాకు చెందిన బానోతు వంశీ అనే యువకుడి వద్ద నుంచి 500గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పలువురిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అమ్మాపురంలో..

తొర్రూరు: మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన గంధం రాజు అనే యువకుడి వద్ద రూ.2,550 విలువ చేసే 51 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ సోమవారం తెలిపారు.

వీహెచ్‌పీఎస్ మండల కమిటీ ఎన్నిక

బయ్యారం: వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) మండల అధ్యక్షులుగా నిమ్మల లింగయ్యను ఎన్నుకున్నారు. సోమవారం బయ్యారంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షులుగా పిచ్చయ్య, ప్రధానకార్యదర్శి వినోద్‌కుమార్, కోశాధికారి లింగస్వామి, ప్రచారకార్యదర్శి మల్లేష్, సహాయ కార్యదర్శులుగా కుమారస్వామి, అర్జున్‌ను ఎన్నుకున్నారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి



గార్ల: మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన రైతు గౌని ముని పాడిగేదె సోమవారం విద్యుదాఘాతంతో గురై మృతిచెందింది. నష్టపరిహారం అందించాలని విద్యుత్ అధికారులను బాధిత రైతు డిమాండ్ చేశాడు.

యూరియా కోసం నిరీక్షణ



గార్ల: క్యూలో రైతులు

గార్ల: గార్ల సొసైటీ కార్యాలయంలో సోమవారం యూరియా కోసం రైతులు క్యూలో నిలబడి బారులు తీరారు. ఒక యూరియా బస్తా మాత్రమే ఇచ్చారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

నర్సింహులపేట: మండల కేంద్రంలో సోమవారం పీఏసీఎస్ కార్యాలయం ఎదుట యూరియా కోసం వందలాది మంది రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరీక్షణ చేశారు.

డోర్నకల్: మండల కేంద్రంలోని న్యూకృష్ణా ట్రేడర్స్‌లో 120 ఎరువుల బస్తాలతో పాటు డోర్నకల్ సీపీఎస్‌లో 70 బస్తాలను పంపిణీ చేయగా రైతులు పెద్ద సంఖ్యలో ఎరువుల కోసం ఎగబడ్డారు. వ్యవసాయ అధికారుల సమక్షంలో ఎరువుల బస్తాలను పంపిణీ చేశారు.

నాడు తల్లి.. నేడు తండ్రి మృతి



తండ్రి మృతదేహం వద్ద రోదిస్తున్న కూతుళ్లు

కేసముద్రం: నాడు తల్లి.. నేడు తండ్రి మృతి చెందడంతో ఇద్దరు కూతుళ్లు అనాథలుగా మారారు. ఈ విషాదకర ఘటన మున్సిపాలిటీ పరిధిలోని కట్టుకాల్వతండాలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం...తండాకు చెందిన ఆంగోత్ శ్రీను(40) సరిత దంపతులకు ఇద్దరు కూతుర్లు వర్షిణి(ఇంటర్ ఫస్టియర్), హర్షిణి (8వ తరగతి) ఉన్నారు. 11 నెలల క్రితం సరిత కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు పాల్పడింది. ఈ క్రమంలో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీను సోమవారం మృతి చెందాడు. 11 నెలల వ్యవధిలో తల్లి, తండ్రి మృతి చెందడంతో ఇద్దరు కూతు ళ్లు గుండెలవిసేలా రోదించారు. ఇక తమకు దిక్కెవరంటూ తండ్రి మృతదేహం మీద పడి బోరున విలపించారు. అమ్మా,నాన్న మమ్మల్ని వదిలి పోయారా.. ఇప్పుడు తాము ఎలా బతకాలంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు.